


'నీకీ జన్మలో పెళ్ళయ్యే యోగంలేదు' ఉసూరుమంటూ కుర్చీలో కూలబడ్డాడు మోహన్.

'వెరీగుడ్' పకపక నవ్వసాగింది గీత.

'నోరు మూసుకో నాకు ఒళ్ళు మండు తోంది'

'సార్, ఒక్కక్షణం...వదినా! ఐస్‌వాటర్' అని లోపలికు అరచి లేచి వచ్చి అన్న కూర్చున్న కుర్చీ చేతి మీద కూర్చుంది గీత

'నోరు మూసుకుంటాను గాని, ఈ విషయం చెప్పు. నాకెందుకు పెళ్ళయ్యే యోగం లేదు' ఆమె కళ్ళు చిలిపిగా నవ్వు తున్నాయి.

కాసేపు నిశ్శబ్దంగా వుండి నిట్టూ రుస్తూ అన్నాడు మోహన్.

'నువ్వే విషయాన్నీ సీరియస్‌గా తీసు కోవడం ఎప్పుడు నేర్చుకుంటావు గీతా!'

అన్నయ్య భుజాల చుట్టూ చేతులువేసి అతన్ని కుదిపేస్తూ అంది గీత 'నా విషయాలన్నీ చూచి పెట్టడానికి మా అన్నయ్య వున్నాడుగా.' అతను మాట్లాడ కుండా చెల్లెలి కళ్ళల్లోకి ఆప్యాయంగా చూస్తూ కూర్చున్నాడు. ఒక్క క్షణం మౌనంగా వున్న గీత వదిన ఐస్‌వాటర్ తేవడం చూచి పకపక నవ్వసాగింది.

'అయ్యో! వదినా...ఇప్పుడు అన్నయ్య ఒళ్ళు మండడం మానేసింది. చూడు ఎంత చల్లగా అయిపోయిందో!...వెంటనే కాఫీ అర్జంట్...'

శారద సన్నగా నవ్వుకుంటూ కాఫీ తీసుకు రావడానికి వెళ్ళింది. అన్నా చెల్లెళ్ళిద్దరూ మేడమీద కెళ్ళారు పిట్టగోడమీద ఎక్కి కాళ్ళూపుతూ కూర్చుంది గీత

'ఏయ్ మొద్దా! పడ్తావు' దగ్గిరకొచ్చి చెల్లెలిని పట్టుకుంటూ కసురు కున్నాడు మోహన్ కానీ గోడ దిగలేదు. శారద కాఫీలతో వచ్చింది. అంతా సర్దు కున్నాక అడిగింది గీత.

'ఇప్పుడు చెప్పు ఎందుకంత విసు క్కున్నావు నామీద'

మోహన్ శారద వైపు తిరిగి నవ్వుతూ అన్నాడు.

'చూశావా శారదా! గీతకు పెళ్ళిపగం లేదే అని ఎంత బెంగో'

చటుక్కున గోడదిగి అన్న వెనగ్గా వచ్చి అతని మెడను రెండు చేతులతో చుట్టేస్తూ 'అన్నయ్యా! పెళ్ళికాకపోతే అంతబెంగగా వుంటుందా?' అంది తమాషాగా నవ్వుతూ. ఒక్కక్షణం నిశ్శబ్దం తర్వాత అన్నాడు మోహన్.

'చూడు గీతా! నా దగ్గర నీకు రహస్యాలెందుకు చెప్పు, ఇలారా నీ మనసులో ఏముందో నాకు చెప్పు'

అన్నయ్య స్వరంలో మార్పుకు గీత ఉలిక్కిపడింది. మౌనంగా అన్న ప్రక్కన వచ్చి కూర్చుని, అతని వేళ్ళు ముడుస్తూ అంది. 'నాకు నీ దగ్గర రహస్యాలేముంటా యన్నయ్యా!'

'అదికాదు చెల్లెమ్మా...నువ్వు ఎందుకని అందర్నీ కాదంటున్నావో నాకర్థం కావడం లేదు. నీకు నచ్చుతాడనే నమ్మకం వుంటేనే నీకు చూపిస్తున్నాను. నువ్వో, అతనో, ఎవరో ఒకరు కాదనేస్తున్నారు. ఇంటర్వ్యూ పేరిట పూర్ — ఫెలోస్ వాళ్ళను హడలు కొట్టే యడంలేదు కదా నువ్వు' కొద్దిగా నవ్వాడు మోహన్.

'ఆడదాని ఇంటర్వ్యూకే హడలి పోయేవాడు పెళ్ళి చేసుకోకపోతే నేమంట?'

'సరే ఆ విషయాన్ని వదిలెయ్. నీ మనసులో ఎవరైనా వుంటె చెప్పు ... నేను

నీ మాట ఎప్పుడైనా కాదన్నానా?'

అంతవరకు మౌనంగా తలవంచుకుని కూర్చున్న గీత నింపాదిగా కూర్చుంది.

'నా మనసులో వుండేది నాకు తెలియడం లేదబ్బా, నీకేమన్నా తెలుస్తోందా? ఏం వదినా! నా మనసులో ఎవరైనా వున్నారేంటి?' అన్న వైపు కొంటెగా చూస్తూ అంది గీత శారద సన్నగా నవ్వుకుంది.

'నిజం చెప్పు గీతా! తమాషాకు కాదు' మోహన్ నవ్వలేదు.

'నిజం చెప్తే నమ్మవు కదా! సరే వుండు వెంటనే ఎవరో ఒకర్ని ప్రేమించేస్తాను. వదినా! నువ్వు చెప్పు ఎవరిని ప్రేమించను? కాలేజీ మానేసి నాయె! మనింట్లో పనిచేసే రాఘవులు తప్ప వాకిటకెవరూ మగపురుషులు కన్పించడం లేదు. వాడు మరీ ముసలివాడై పోయాడు వదినా!' ఈ మారు కొద్దిగా నవ్వింది శారద ఆడబడుచు జాలి గొలిపే మొహం చూసి. ఇక ఏమీ చెయ్యలేక తనూ నవ్వేసాడు మోహన్. అందరి నవ్వులూ ఆగిపోయాక మెల్లగా అడిగాడు.

'సరే. నీకెటువంటి వాడు కావాలో చెప్పు గాలిస్తాను'

గీత జవాబు చెప్పలేదు.

'చూడు గీతమ్మా! ఎప్పుడూ మాతో వుండి పోలేవు. అది నువ్వు — పైకి చెప్పకపోయినా నీకూ తెలుసు అటువంటప్పుడు నువ్విప్పుడు సిగ్గుపడి నిన్ను నువ్వు దాచుకుంటె తర్వాత గతించిపోయిన దానికి అందరం చింతించాల్సివుంటుంది'

'లేదన్నయ్యా. నేను సిగ్గుపడడంలేదు' వేలగోళ్ళు చూస్తూ అంది గీత.

'అయితే చెప్పు. నీ మనస్సు విప్పి మాట్లాడు. నీ కెటువంటి డిగ్రీ వున్న వాడు కావాలి?'

'ఏ డిగ్రీ అయినా సరే. ఒక డిగ్రీ వుంటేచాలు పొట్టగడవడానికి'

'ఎంత ఆస్తి వుండాలి'-

'అవసరాలు తీరేంత'

'ఇంటికి ఏ కోడలు కావాలనుంది?'

'అటువంటి అభ్యంతరాలేం లేవు'

'అత్తా, ఆడబిడ్డలుండచ్చా?'

'నిరభ్యంతరంగా'

'ఎటువంటి అందాన్ని నువ్వు కోరుకునేది?'

'అందమా?...నీలా వున్నా చాలు' అంతవరకు సీరియస్‌గా వున్న గీత ఇక ఆగలేనట్టు పక్కున నవ్వేసింది. మోహన్ కూడా నవ్వుతూ శారదవైపు చూచాడు.

ఆమె సంతృప్తిగా తల వంచుకుంది.

కొద్దిసేపు ముగ్గురూ నిశ్శబ్దంగా కూర్చున్నారు. తనతో ప్రమేయంలేని ఆ అన్నా చెల్లెళ్ల మధ్య కూర్చోలేక లేచి వెళ్ళిపోయింది శారద తను అక్కడ వుండడం మూలంగా గీత ఫ్రీగా మాట్లాడలేకపోతోందని కూడా ఆమెకు అనుమానం కలిగింది వెళ్ళిపోయే ఆమెను ఇద్దరూ వారించలేదు. గీత కోరుకుంది కూడా అదే. ఆమెకు వదిన అంటే ఇష్టమేగాని ముభావంగా వుండే వదినదగ్గర తన మనస్సును విప్పుకోవాలనిపించలేదు. ఇప్పుడు తల్లీ, తండ్రీ, ఆడదిక్కు, మొగదిక్కు అన్నీ అన్నయ్యే వదిన పూర్తిగా వెళ్ళిపోయేవరకు ఆగి మొదలెట్టింది గీత.

'అన్నయ్యా! నువ్వు అన్నీ మామూలు విషయాల గురించి అడిగావు కానీ అంతకంటె భిన్నమైన దేదో కోరుకుంటాను నేను. ఆ కోరికలు నీకు వాస్తవానికి దూరంగా అన్పించవచ్చు చిత్రమైనవి అనుకోవచ్చు ఈరోజు అన్నీ నీకు చెప్తాను. విని హేళన చేయకు.'

'గీతమ్మా! నేను నిన్ను హేళన చేస్తానని నువ్వనుకుంటున్నావా?'

ఆమె అన్నకు జవాబు చెప్పకుండా తన ధోరణిలో మొదలెట్టింది.

'నాకు మొదటి నుండీ అశాంతి అంటె భయం. మన బాల్యమంతా అందులోనే గడచిపోయింది... చిన్న విషయాలను పెద్దవి చేసుకుని అశాంతిని కొని తెచ్చుకునే మనుష్యులకు నేను సానుభూతిని చూపించలేను. లోపల ఏడ్చినా, పైకి నవ్వగలగాలి. తను నవ్వుతూ ఎదుటివారిని నవ్వించగలగాలి...' చెల్లెలిని మధ్యలోనే ఆపుతూ అన్నాడు మోహన్,


'చూడు చెల్లెమ్మా! మనిషికి బాధలంటూ వుండకపోవు. వాటిని తన ఆప్తులకు చెప్పుకుని తృప్తి పడ్తాడు, తన భారం తీర్చుకుంటాడు. ఒక రకంగా ఈ బాంధవ్యం భార్యాభర్తలలో ఎక్కువగా వుండాలి. ఒకరి బాధలు ఒకరు పంచుకోకపోతే వాళ్ళు భార్యాభర్తలయి లాభమేమిటి?'

'దానిని నేను కాదనడం లేదన్నయ్యా! అన్నిటిని సమంగా పంచుకున్న భార్య అతని కష్టాలనుకూడా సమంగా పంచుకోవల్సిందే... కానీ...కాని దానికి ఒకగిరి గీసుకోవాలి. జీవితంలో సుఖాలకంటె కష్టాల శాతం ఎక్కువ. మనం కష్టాలతో జీవిస్తున్నామని పదేపదే అనుకోకూడదు భార్యతో ఇరవయినాలుగు గంటలూ చర్చించకూడదు. కష్టాలలోనే సుఖాన్ని వెతుక్కొని నవ్వగలగాలి. నా భయం ఏమంటే భర్తకొరకు అన్నీ వదులుకున్నట్టే భార్య కొద్దికొద్దిగా తన వ్యక్తిత్వాన్నికూడా వదులుకోవడం మొదలెడ్తుంది. క్రొత్తలో భర్తను ఓదార్చిన భార్య, భర్త మనస్తత్వానికి అలవాటుపడిపోయి తనను తను ఓదార్చుకోవలసిన స్థితికివస్తుంది భర్త సాహచర్యంతో ఆమెకూ జీవితమంతా కష్టాలమయంగా అన్పిస్తుంది. తనను ఓదార్చుకోలేక, భర్తను ఓదార్చలేక స్త్రీ మానసికంగా కృంగిపోతుంది. దాని ఫలితం కలతలు. అశాంతి అటువంటి వాతావరణంలో పెరిగే పిల్లలకు ఎంత మానసిక కానందముంటుందో నువ్వే ఆలోచించు.'

ఆవేశంగా చెప్పుకుపోతున్న చెల్లెలిని కొత్తగా, వింతగా చూస్తున్నాడు మోహన్.

'అనారోగ్యం మనుష్యులకు రాక మానలకురాదు. 'నాకు జబ్బువచ్చిందే' అని పదేపదే గొణుక్కోవడంవల్ల లాభంలేదు అది పోయేమార్గం చూచుకోవాలిగాని భార్య ఎదురుగా కూర్చుని 'నాకు సరిగ్గా జీర్ణం కావడంలేదు, కళ్ళు మంటలు, ఒంట్లో వేడిగావుంటోంది' అంటూవుండే అతనికి జబ్బుపోదు సరిగదా ఆమెకు మనోవ్యాధి పట్టుకుంటుంది. ఈ రకం మనుష్యులు డాక్టర్ల దగ్గరకు వెళ్లడానికి ఇష్టపడరు. బహుశ వీళ్ళు ఈ సానుభూతిని కోరుకుంటారేమో ఎక్కువగా అన్పిస్తుంది నాకు. నిజమే. ఆమె సానుభూతి చూపిస్తుందిగాని మందిచ్చి జబ్బును మాయం చేయలేదుకదా! తలనొప్పి అయితే అమృతాంజనం వ్రాయగలదు. కాళ్ళనొప్పులయితే కాళ్ళు పట్టగలదు లోపల జీర్ణాశయంలో వుండే అవకతవకలను ఆమేం చేయగలదు సానుభూతి చూపించడం తప్ప. ఆ తర్వాత ఆమె మనోవ్యాధికి ఎవరు సానుభూతి చూపించాలి?...సాధ్యం అయ్యేపనిని సాధించుకోవాలి. సాధ్యం కాని దాని గురించి మర్చిపోవాలి. అంతేకాని చేతులు ముడ్చుకుని

క్రొత్తది!
టినోపాల్
యొక్క
మితవ్యయ ప్యాక్





'కార్పికి సరిపోయే పొట్లములో'.
'రెగ్యులర్ ప్యాక్‌లో కూడ లభిస్తోంది.
సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్
సుహృద్ గైగి లిమిటెడ్, బొంబాయి-1.

sgt 31/67 TL

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్

రు 210/ విలువగల
బ్రిస్టల్ 3 బ్యాండ్
ఆల్ వరల్డ్ పోర్టబుల్
ట్రాన్సిస్టర్ నెలకు



రు 25/- చొప్పున వాయిదాలపై చెల్లించి
పొందండి మీ ఆర్డరుకై నేడే వ్రాయండి.

BRITAIN AGENCIES,
(WAP) P.B. 1232, Delhi-6.

తెల్లమెంట్రుకలుండవు

పొగడడం మా అభిప్రాయం కాదు. కాని "మా కేశ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలున్నట్టుగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/-
Bengal Ayurved Bhawan (55)
P. O. Katri Sarai, (Gaya)

# నీకీజన్మలో పెళ్ళికాదు

దిగులుపడూ కూర్చుంటే ఆయననుట్టూ ఏడుస్తూ భార్యాబిడ్డలు.. అంతకంటే వేరే ఎక్కడా నరకం చూడాల్సిన అవసరంలేదు.'

'ఇంకొక రకం మనుష్యులుంటారు చీటికి మాటికి కోపం తెచ్చుకుంటూ. కానీ వీళ్ళలో సుగుణం కాని సుగుణం ఏమంటే వెంటనే తను కోప్పడ్డ విషయం కూడా మర్చిపోతారు. వీళ్ళకు ఆమధ్య కాలంలో పిల్లలు బిక్కు బిక్కుమని పోయి ఎంతగా భయపడిందీ తెలియదు భార్య మనస్సు ఎంత గాయపడిందీ తెలియదు. మరు నిముషంలో వాళ్ళు మామూలుగా మాట్లాడ గలరు లిట్టు భరించిన భార్య కూడా అలాగే మాట్లాడాలనుకుంటారు. ఆవిడ కంటూ కాస్త ఆత్మాభిమానం వుంటుందని ఆలోచించరు. అల్పసంతోషి యైన స్త్రీ అయితే అతనితోపాటు నవ్వుతుంది. కానీ మరలా ఏ నిముషంలో అతనికి కోపం వస్తుందోనని లోపల భయపడూనే వుంటుంది. ఆ గృహిణి ఎంతకాలం అలా భయాలమధ్య బ్రతగ్గలదు? ఆ ఇంట్లో ఆమెకు ఆత్మ సంతృప్తి వుంటుందేమో గాని శాంతిమాత్రం కాగడాబెట్టి వెతికినా కన్పించదు.'

ఎప్పుడూ గలగల నవ్వడమే తెలిసిన చెల్లెలు ఇన్ని విషయాలు చెప్తుంటే ఆశ్చర్యంగా వింటున్నాడు మోహన్.

'నా భర్త నా వ్యక్తిత్వానికి కాస్త విలువ నివ్వాలి. నన్ను భార్యగా ప్రేమించాలి మనిషిగా గౌరవించాలి నన్ను ఆజ్ఞాపించవచ్చు. కానీ అవమానించకూడదు భార్యాభర్తలమైనాడు సర్వం అతనికి అర్పణ ఐపోతుంది అలా అవ్వాలనే నేనూ కోరేది కానీ నా మనస్సు గాయపెట్టి బలవంతంగా నానుండి ఏదైనా సాధించదలచుకుంటే మాత్రం అతనేమీ పొందలేడు. ఆ విషయం అతనికి తెలియాలి

'ముఖ్యంగా అతను 'మంచివాడు' అయి వుండాలి కానీ మంచితనాన్ని ప్రదర్శించుకో వాలని తాపత్రపడకూడదు ఎటువంటి వ్యక్తు లతోనైనా కలసి మెలగ గలగాలి పొగడ్తనైనా, అవమానాన్నైనా, విమర్శనైనా ఎదుటి మనిషికి పట్టుపడకుండా లోపల దాచుకుని పైకి ఏమీ కానట్టు నటించగలగాలి. జీవితాన్ని సమస్యలమయం కాకుండా దేవుడిచ్చిన వరంగా తీసుకోవాలి.'

ఆమె చెప్పడం ఆపింది. మోహన్ కన్నార్పకుండా చెల్లెలివైపే చూడసాగాడు. ఆమె అంత ఎత్తులో వున్నట్టనిపిస్తోందతనికి. మామూలు చెల్లెలుగాగాక అపూర్వమైన వ్యక్తిత్వంగల స్త్రీలా అగుపిస్తోంది. అతని మార్పుకు తట్టుకోలేకపోతున్నాడు. అన్న కళ్ళల్లోకి చూచిన గీత ఉలిక్కిపడింది. మరునిముషంలోనే తన ఆవేశాన్ని అదుపులోకి తెచ్చుకుంటూ అంది.

'ఏమిటా మొహమూ నువ్వూనూ, నేనేదో నీకు తోచడంలేదని తమాషాగా అల్లిబొల్లి కబుర్లు చెప్తుంటే వాటిని సీరియస్‌గా తీసుకుంటున్నావా? భలేవాడివే.'

అతను మాట్లాడలేదు. ఆలోచిస్తూ వున్నాడు. 'తన చెల్లెలు కోరేలాటి వ్యక్తిని తను వెతకగలడా?'

'అన్నయ్యా!' గలగల నవ్వుతున్న చెల్లెలి వైపు వింతగా చూసాడు మోహన్.

'భలే ఫూల్‌వయిపోయావన్నయ్యా' ఇంకా నవ్వుతోందామె.

'ఏమిటి గీతమ్మా' సీరియస్‌గా అడిగాడు — 'ఏమిటి గీతమ్మా' సీరవంగా విను కున్నాడు మోహన్.

గీత నవ్వు ఆపి అక్కడనుండి లేచింది. మెట్లుదిగి వెళ్ళి పొగగూడు దగ్గరనిల్చుంది. వెంటనే తిరిగివచ్చి అన్నఎదురుగా నిల్చుంటూ అంది.

'అన్నయ్యా! ఇలారా వదిన ఏదో మంచి కూరచేస్తోంది. ఘుమాయిస్తోందనుకోవాలు' చెయ్యి పట్టుకుని లాక్కుపోయింది అతనిని గూటివరకు క్రిందనుంచి వచ్చే మధురమైన పోపు వాసన అతనిని కదలించలేకపోయింది.

* * *

ఆ రాత్రి పదకొండుగంటల ప్రాంతంలో గదిలో ఒంటరిగా నిద్రరాక అటూ ఇటూ పొర్లుతూవుంది గీత. ఆమెకు అశాంతిగా వుంది. మనస్సు నిండు కున్నట్లయింది. కాలేజి మానేసి తను ఇంట్లో ఏమి చేస్తున్నట్లు? తన జీవితంలో స్థిరపడేదెప్పుడు? తను ఉద్యోగం చేయదల్చుకోలేదు. స్త్రీకి గొప్ప ఉద్యోగం మరొకటుంది. దాన్ని సరిగాచేయగలిగితే అంతకంటే ఔన్నత్యం మరెక్కడుంది? తను పరిపూర్ణ స్త్రీగా భర్తకు భార్యగా, బిడ్డలకు తల్లిగా, తను కోరుకునేవి సాధించగలదా?

'హెడెన్సా'


మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరకును

ప్రత్యేక చికిత్స
Licenced under M & T. P.
Act — Rule (83)
నిర్బలత్వనివారణము:— నరాల బలహీనత పోయి మంచిశక్తి కల్గుటకు వైకి మరణకు తైలం 1 సీసా రూ. 27/-. పైకం ముందుగా పంపాలి.
డా. రత్నం సన్స్, (Estd 1904)
ఆజంపురా రైల్వే వంతెన వద్ద,
New Malakpet,
హైదరాబాద్ — 36 ఆం ప్ర.

దీపావళికి ఉచిత బహుమతి

ప్రఖ్యాత కాశ్మీర్ శాల్వలు— ఎంబ్రాయిడర్డు సెట్, అన్ని వెరైటీల రంగులలో. 1కి రు. 8, 2కి రు. 15, 3కి రు. 21. మిల్సు రకం రు 12, 2కి రు 22, 3కి రు 31/-, 4కి రు. 40/-
గమనిక: 2 శాల్వలు ఆర్డరు పంపువారికి సిల్కు స్కార్ఫ్/లేడీ పర్సు ఉచితంగా పంపబడును. స్టాకు పరిమితం

MAHALAXMI (SHAWLS 27)
G. B ROAD, DELHI-6.

ఉచితము! ఉచితము!!!
తెల్ల మచ్చలు
మా ప్రఖ్యాతివహించిన 'దాగసోఫా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతి వహించి యున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చల రంగుమారుట ప్రారంభం, పిమ్మట కొన్నిరోజులలో సంపూర్ణముగా బాగుచేయు శక్తిగలదు. ఉచితముగా ఒక పాకెట్ మందు ఇవ్వబడును. నకిలీలను చూచి మోసపోకండి.
Bengal Ayurved Bhawan (S)
P. O. Katri Sarai, (Gaya) India

# నీకీజన్మలో పెళ్లికాదు

మొన్న భోజనాల సమయంలో అన్నయ్య చెప్పిన శ్రీధర్ గుర్తుకొచ్చాడు. అన్నా, వదినల దృష్టిలో అతను తనను పెళ్లి చేసుకోవడానికి అంగీకరిస్తే తనకంటె అదృష్టవంతులు మరొకరుండరు. వెంటనే ఒక ఆలోచన తట్టిందామెకు. చప్పుడుకాకుండా లేచి గదిలో లైటు పైకి కన్పించకుండా తలుపులన్నీ వేసి బెడ్‌లైట్ తీసేసి టేబిల్ లైట్ వెలిగించింది. కాగితం, పెన్ తెచ్చుకుని మొదలెట్టింది ఆమె. తనకూ, అన్నకూ జరిగిన సంభాషణంతా అందులో ఎక్కించేసరికి ఆమె అలసిపోయింది. ఇంకా వ్రాయవలసింది వుంది. కానీ తేలికపడిన గుండె విశ్రాంతిని కోరుతోంది. నిద్ర ముంచుకొచ్చింది. సగం సగంలో ఆపేసిన ఉత్తరంమీద ఒరిగిపోయి సుఖంగా నిద్రపోయింది. తెలతెలవారుతుండగా మెల్కువ వచ్చి, ఆ ఉత్తరం పూర్తిచేసి, బరువైన ఆ ఉత్తరానికి ఎక్కువగా స్టాంపులంటించి వీధి చివరనున్న 'పోస్ట్‌బాక్స్'లో వేసివచ్చి గట్టిగా గాలి పీల్చుకుంది గీత.

* * *

దూకుడుగా గదిలో కొచ్చిన షకీలా, శ్రీధర్ దీర్ఘంగా ఉత్తరం చదువుకోవడం గమనించి నిశ్శబ్దంగా కూర్చుంది. ఎంత సేపటికీ ఉత్తరంలోనుండి తలెత్తని శ్రీధర్‌ను విసుగ్గా పిలుస్తూ అంది,

'ఆ ఉత్తరం తర్వాత చదువుకుందువు గాని. ముందు నా విషయం చెప్పు. మావారికి కావలసిన సర్టిఫికేట్ తెచ్చావా లేదా?'

శ్రీధర్ ఉత్తరంలోనుండి తలెత్తి అన్నాడు.

'నీకు సర్టిఫికేట్ తెచ్చానుగాని, కాసేపు కూర్చో షకీలా నీతో పనుంది'

ఆమె మౌనంగా కూర్చుంది ఫిలిం ఫేక్ తిరగేస్తూ.

శ్రీధర్‌కు గీత వ్రాసిన ఉత్తరం లేటుగా ఈరోజు వచ్చి చేరింది. సగంవరకు చదివిన శ్రీధర్ షకీలా రాకతో ఉత్తరం ఆపాడు. మిగతాది చదవబోయేముందు ఒక్కక్షణం ఆలోచించాడు.

'ఎందుకిలా వరదలో గోదారిలా ఆకర్షిస్తోందీ అమ్మాయి!'

'మీకు నా అభిమతాలన్నీ వ్రాసాను. ఇందులో సిగ్గుపడాల్సిందేమీ నా కగుపించ లేదు. నా జీవిత భాగస్వామిని ఎన్నుకోవడంలో నేను తప్పటడుగు వెయ్యకూడదనే నా కోరిక.

అన్నయ్య చెప్పారు. మన రెండు కుటుంబాలమధ్య మన వివాహవిషయమై మాటలు జరిగాయని, మనిద్దరం ఒప్పుకుంటే జరగడమే తరువాయని. అందుకే ఇంత ధైర్యంగా మీకు ఉత్తరం వ్రాయగల్గుతున్నాను. నా విషయాలేవీ తెలియని మీరు సమ్మతి తెలియజేస్తారని నా భయం. ఒకవేళ అలాగే జరిగితే ఇప్పుడు సిగ్గుపడేందుకు అప్పుడు నేను చింతించాల్సివుంటుంది.'

మీకు కొన్ని విషయాలు చెప్పాలి. ఆ విషయాలు నా భాగస్వామి మనసులో ఎటువంటి అనుమానాలకూ దారితీయకూడదనే ముందుగా చెప్తున్నాను.

'కాలేజీలో అడుగుపెట్టి నేను బెరుగ్గా దిక్కులు చూస్తున్న సమయంలో నాకు ఒకతనితో పరిచయమయింది. నా క్లాసులలో నన్ను సిదార్ధ్ర సఖ్యంలో సంతోషింపచేసిన అతను నాకు స్నేహితుడయ్యాడు. ఆ స్నేహం బలపడిందే కాని, తరగలేదు. ఇప్పటికీ మా ఇంటికి వస్తుంటాడు. ఒకమారు వదిన అంది 'అతనిని నువ్వెందుకు పెళ్లి చేసుకోకూడదు?' అని 'ఇన్నిసంవత్సరాలలో ఒక్కక్షణమైనా అతనిమీద నా కటువంటి ఊహ కలగలేదు వదినా' అని చెప్పాను. 'అయితే అతను నీకేమవుతాడు?' అంది.

కుతూహలంగా 'స్నేహితుడు' అన్నాను. వదిన నవ్వి అంది 'ఎవరు చెప్పినట్లు మన భారతదేశం పర పురుషుడితో స్నేహం చేస్తే అతను సోదరుడయినా అవ్వాలి ప్రియుడైనా అవ్వాలి — అంతకంటె మరేమీ కాదు. ఒకవేళ అయినా సంఘం కానివ్వదు. నిన్ను నా యీ మాటకే బహిష్కరిస్తూ నీలో అదే భావనను కలుగజేస్తుంది' — అని. నిజమే వదిన చెప్పినదాంట్లో అబద్ధంలేదు కానీ నామీద నాకు నమ్మకముంది. భార్యాభర్తల బాంధవ్యంకంటె, అన్నాచెల్లెళ్ల బాంధవ్యం కంటె స్నేహంలో మరేదో బాంధవ్యముంది. దాని స్వరూపాదులు నాకయితే తెలియవు కానీ స్నేహానికున్న బాంధవ్యం, దానికున్న విలువ దానికున్నాయి. స్నేహాన్ని ఏదో బాంధవ్యంగా ఎందుకు మార్చుకోవాలి? మార్చి దాని విలువ ఎందుకు నాశనం చేయాలి?...మీరు నాతో అంగీకరించలేరా?...'

'[illegible] నీగా విడిపోక, నా మనస్సు [illegible] ఆలోచించడం నేర్చుకున్నాక ఒకఅబ్బాయిని కలుసుకోవడం తటస్థించింది. అతిమామూలుగా మాట్లాడేదానిని. అతనూ అలాగే మాట్లాడేవాడు. దానిని నేను స్నేహం అనను. ఉత్త పరిచయం మాత్రమే. కానీ తమాషా ఏమంటే ఒకరోజు అతను హఠాత్తుగా 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను' అన్నాడు. మొదట కోపమొచ్చినా, నిదానంగా ఆలోచిస్తే అందులో అతని అపరాధమేమీ లేదనిపించింది. అతనికి మెల్లగా నచ్చచెప్పడానికి ప్రయత్నించాను. అతనికి అర్థం కాలేదు. ఆఖరకు చెప్పాను.

'మీ మనస్తత్వానికీ, నా మనస్తత్వానికీ సరిపడదు. ఇప్పుడు సర్దుకుపోతామని ప్రమాణాలు చేసుకున్నా తర్వాత జీవితంలో పశ్చాత్తాపపడాల్సివుంటుంది. క్షమించండి' అని. అయినా అతను నన్నర్థం చేసుకోవడానికి ప్రయత్నించలేదు. మా ఇద్దరిదీ ఒక కులం కానందున నేను నిరాకరిస్తున్నానని నిర్ధారణ చేసుకున్నాడు. అదేమాట నాతో అన్నాడు. నేనేమని చెప్పి నమ్మించను? నాకు కులమత తారతమ్యాలంటే అసహ్యమని ఆ అమాయకుడికెలా తెలుస్తుంది?... అతను అప్పుడప్పుడు కన్పిస్తాడు. ఎదురుగా మాట్లాడే అతని కళ్ళల్లో ఉద్వేగాలు నేను చదవగలను... నా మనసును మోసం చేసుకునేకంటే ఇంకెవరినో మోసం చేయడం మేలనిపిస్తుంది నాకు. కానీ ఒకటే భయం, అతని 'ప్రేమ' నా జీవితభాగస్వామిలో అనుమానం మొలకెత్తించదు కదా!' అని.

'ఇవన్నీ మీకు వ్రాయడంలో నాఉద్దేశం ఇప్పటికే మీకు అర్థమయిందనుకుంటాను. నన్ను శాసించగల మనిషికోరకు, నన్ను నడిపించగల మనిషికోఅకు, నన్ను తనలో ఐక్యం చేసుకోగల మనిషికోఅకు నా అన్వేషణ. అందుకే ఈ ప్రయత్నం. ఈ అన్వేషణలో, ఈ నిరీక్షణలో నేను గెలవకపోయినా పర్వాలేదు. కానీ గెలిచి ఓడిపోతే మాత్రం భరించలేను.

'మీరు సహృదయులని విని నా వ్యక్తిగత విషయాలు మీతో చెప్పుకున్నాను. నేను మీ కేదో అయినప్పుడు ఇందుకు చింతించను నేను. ఒకవేళ ఏమీ కాలేకపోతే నేను చింతించేలా మీరు ప్రవర్తించరు కదూ?—గీత.

పూర్తిగా ఉత్తరం చదివి కాగితం ఉండచుట్టి విసిరేశాడు శ్రీధర్, [illegible] కలం కిందపెట్టి [illegible] ... షకీలా.


'ఏమిటి శ్రీధర్!'

'చదువు' ఆమె చేతికి ఉత్తరం అందించి రెండుచేతులూ వెనక్కు కట్టుకుని [illegible] మూమకున్నాడు శ్రీధర్. ఆ ఉత్తరం పూర్తిగా చదివాక అంతా అయోమయంగా వుంది. అది లేటుగా అందడంవల్ల అ అమ్మాయి ఇచ్చిన గడువు కొన్ని గంటలు


దివ్యమైన పరిమళం

ప్రియ

మనోహరమైన ప్రియ సుగంధము మిమ్ము స్వప్నసౌఖ్యాలపేర్చును. మిమ్ము దినమంతా నవ కుసుమ సౌరభములతో ఉల్లాసముగా నుంచును.




బెంగాల్ కెమికల్

కలకత్తా * బొంబాయి * కాన్పూరు * ఢిల్లీ



ఓం । తత్ । సత్ ।



సుఖ జీవిత సేవ

"సిద్ధ వైద్య మహిమ"

నిరుపమ సాటిలేని కీర్తికి ఒక తార్కాణము

కే. టి. కృష్ణమూర్తి ఆచారి గారి

'మేల్ మాయిల్ మందు'

(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దుర్లు, పొట్లు, గజ్జి (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమురులు, నాడితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పువడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తముతో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వేళ్ళు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదము నందు నల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వేళ్ళు తగ్గుట, ముక్కు సొట్టపడుట చూచుటకు వినుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) మాసె, లేహ్యము రు. 11/ తపాల ఖర్చు రు. 2-50

8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు. 5/- తపాల ఖర్చు రు. 2/-

సిద్ధ డాక్టర్

కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు

5/22, మేల్ మాయిల్ P.O. (N.A Dt.)

మాత్రమే వుంది. ఆ కొద్దికాలంలోనే తన జీవితాన్ని నిర్ణయించుకోవాలి.

అంత పెద్ద ఉద్యోగస్థుడికి ఒక్కమారు తన అంతస్థు మెట్లన్నీ చరచర దిగిపోయి నట్లనిపించింది. ఆమె అంత ఎత్తులో నిల్చుని ప్రేమగా పిలుస్తున్నట్లనిపిస్తోంది. ఆ ఎత్తుకు ప్రేమకు సామ్యం కుదుర్చుకో లేకపోతున్నాడు. కళ్లు మూసుకుని నుదుట నొక్కుకున్నాడు శ్రీధర్.

'తను ఇష్టపడని ఆమె వ్యక్తిత్వం తన నెందుకిలా ఆకర్షిస్తోంది?'

ఉత్తరంలోనుండి తలెత్తింది షకీలా. ఉత్తరం మడచి కవరులోవుంచి అతని కిచ్చింది. ఆమె పెదవులమీద సన్నగా హాసరేఖ మెరిసింది.

'జవాబేం వ్రాద్దామనుకుంటున్నావు శ్రీధర్!'

అతను నిట్టూర్చి మెల్లగా అన్నాడు.

'ఆమెను నేను భరించలేననిపిస్తోంది షకీలా'

ఆమె ఆశ్చర్యపోలేదు. మృదువుగా అంది.

'నాకు తెలుసు నువ్వు భరించలేవని'

'ఎందుకని అలా అనుకున్నావు?' కాతర స్వరాన అడిగాడు.

'ఆ అమ్మాయి నిన్ను ఆకర్షిస్తోంది. అదే క్షణాన తన వ్యక్తిత్వం నిన్ను భయ పెడుతుంది కూడా. స్త్రీ అమాయికంగా తనలో ఐక్యం కావాలని కోరుకునే మగ జాతికి ప్రతినిధివి నువ్వు. ఆమె వ్యక్తి త్వాన్ని నీ అహంకారం ఒప్పుకోదు. నాతో స్నేహంచేసే నీకు ఆమె స్నేహితుడిమీద

# నీకీజన్మలో పెళ్ళికాదు

అసూయ అని నేను అనుకోను. గీత చేసిన పొరపాటల్లా తాను తన గురించి నీకు వ్రాసుకోవడమే. అలా వ్రాసుకుని దుర దృష్టవంతురాలైంది. నీకు తెలియదు శ్రీధర్. స్త్రీ తనను తాను అర్పణ చేసు కోవడంలోనే ఆనందం అనుభవిస్తుంది. అప్పుడామె తన వ్యక్తిత్వాన్ని ఏవగించు కుంటుంది కూడా. ఈ విషయం ఆ అమా యకురాలికి ఏనాడో ఒకనాడు అనుభవాని కొస్తుంది.' ఆమె చెప్పడం ఆపి వాత్స ల్యంగా శ్రీధర్ కళ్లలోకి చూడసాగింది. అతని కనుపాపలు ఏదీ నిర్ధారణ చేసుకో లేనట్లు వేగంగా చలించాయి.

మరలా ఆమే అంది.

'చూడు శ్రీధర్. నీ మనస్సు నీకు తెలుసు. నీకు పరిపాలించడమే తెలుసు గాని పాలించబడడం తెలియదు. బహుశ ఆ అమ్మాయి నిన్ను లాలించి సమర్థించుకో లేదేమో. ఆలోచించిచూడు. నీ ఆవేశం తగ్గాక నన్ను పిలువు' తనకు కావలసిన సర్టిఫి కేట్లు పట్టుకుని వెళ్లిపోయిందామె.

*    *    *

పదిరోజుల తర్వాత ఒకరోజు సాయం త్రం హాలులో అన్నప్రక్కన ముభావంగా కూర్చుని మాటిమాటికి వాకిలివైపు చూస్తోంది గీత. మోహన్, శారద గీత పెళ్లి విషయాలు చర్చించుకుంటున్నారు. నాకీటప్పు పోస్టుమేన్‌ను చూచి గీత ముఖం వికసించడం కనిపెట్టిన వదిన తమాషాగా అంది 'ఎవరిదగ్గర నుంచమ్మా ఆ ఉత్తరం?'

కవరు విప్పుతూ తమాషాగానే జవా బిచ్చింది గీత 'బోయ్ ఫ్రెండ్ దగ్గరనుండి వదినా!'

'నీకే ఒక బోయ్ ఫ్రెండు వుంటే ఎందుకు మాకీ కష్టాలన్నీ' నవ్వుతూ చెల్లెలివైపు చూశాడు మోహన్.

'నీ కష్టాలు తప్పించడానికే అన్నయ్యా ప్రయత్నాలు చేస్తున్నాను' పకపక నవ్వింది గీత. ఆమె చేతిలో వుత్తరం సన్నగా వణికింది.

రాజశ్రీ గీతకు,

మీ ఉత్తరం అందింది. సూటిగా చెప్తున్నందుకు క్షమించండి. వ్యక్తిత్వపు ముసుగులో వున్న మిమ్మల్ని స్వీకరించలేక పోతున్నందుకు మన్నించండి. మీ వ్యక్తి త్వాన్ని గౌరవించగలను. మీ వ్యక్తిగత విషయాలు నాతో చెప్పినందుకు మీరు పశ్చాత్తాపపడేలా నేనెప్పుడూ ప్రవర్తించ నని మీకు హామీ ఇస్తున్నాను.

శ్రీధర్.

కొన్ని నిముషాలు అచేతనంగా నిల్చుండి పోయింది గీత. ఆమె అతని దగ్గరనుండి అటువంటి ఉత్తరాన్ని ఆశించలేదు. యుగ యుగాలుగా స్త్రీ విడిచే నిట్టూర్పునే ఆమె కూడా ఆశ్రయించింది.

మాటా పలుకూ లేకుండా శూన్యంగా చూస్తున్న చెల్లెలిని చూచి భయపడ్డాడు మోహన్. దగ్గరగావెళ్లి ఎక్కడనుండి చెల్లెమ్మా అన్నాడు.

ఆమె కామాట వినిపించలేదు.

'మగవాళ్లు స్త్రీ వ్యక్తిత్వాన్ని గౌరవించి ఆమెను ప్రేమించలేరా ?'

'గీతమ్మా!' ఉలిక్కిపడి సర్దుకుంది గీత 'ఏమైంది నీకు?'

గాభరాగా ప్రశ్నిస్తున్న అన్న చూపుల నుండి చూపులు తప్పించుకుంటూ 'ఏమైంది లెటర్ చదువుకుంటున్నాను' అని ఒక్క అడుగు ముందుకేసింది. 'మన ముత్తాత లిచ్చిన ఓడలు మునిగిపోయినట్లు ఏమిటా ముఖం? నే నొక్క క్షణం మాట్లాడక పోతే నీకు తోచిచావదుగదా!' అని పక్కన పెట్టేసి ఉత్తరం పట్టుకుని తన గదిలోకి పరుగు తీసింది. ఆమె కళ్ళ వెంట ధారగా [illegible] కన్నీటిబొట్లు జారిపడ్డాయి. ●

